ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మూడు సంవత్సరాల లోపు పిల్లల సంక్షేమానికి ఉద్దేశించిన సమగ్ర శిశు బాల స్వాస్థ్య కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ జెపీ నడ్డా మంత్రి ఈ రోజు ప్రారంభిస్తారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 2026 శౌర్య పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

3. రసాయనిక ఎరువుల అధిక వాడకం వల్ల భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఇబ్బంది ఎదురవుతోందని , ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ఆహార ఉత్పత్తుల పరిశ్రమల మంత్రి చిరాగ పాశ్వాన్ చెప్పారు.

**4.** 2026 FIFA World Cup ఫుట్ బాల్ నాకౌట్ దశ ప్రారంభమైంది. మొదటి మ్యాచ్ లో కెనడా, సౌత్ ఆఫ్రికాని ఓడించింది.

**NADDA – SSBSK**:

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈరోజు న్యూఢిల్లీలో జరగనున్న 'సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్' 16వ సదస్సులో "సమగ్ర శిశు బాల్ స్వాస్థ్య కార్యక్రమం" ( SSBSK) ను ప్రారంభించనున్నారు. పిల్లల మనుగడ, ఎదుగుదల, పోషకాహారం ప్రారంభ మెదడు అభివృద్ధికి జీవితంలో మొదటి మూడు సంవత్సరాలు ఎంతో కీలకమైనవని గుర్తిస్తూ, "పెహలే తీన్ సాల్ సంపూర్ణ దేఖ్‌భాల్" ( మొదటి మూడు సంవత్సరాలు పూర్తి సంరక్షణ) అనే దార్శనికతను ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్తుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుతం అమలులో ఉన్న 'హోమ్-బేస్డ్ న్యూబోర్న్ కేర్' (HBNC), 'హోమ్-బేస్డ్ కేర్ ఫర్ యంగ్ చైల్డ్' (HBYC) కార్యక్రమాలను విలీనం చేయడం ద్వారా, పుట్టినప్పటి నుండి మూడేళ్ల

వయస్సు గల పిల్లల కోసం ఈ కార్యక్రమం ఇల్లు  సమాజ ఆధారిత సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందిస్తుందని మంత్రిత్వ శాఖ జోడించింది.

NSD

## PM- SEYCHELLES TEMPLE:

ఆఫ్రికా దేశ పర్యటనలో భాగంగా మూడవ రోజైన ఈ రోజు , ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సీషెల్స్ రాజధాని విక్టోరియాలోని నవశక్తి వినాయగర్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ఆయన భారతీయ ప్రవాసులతో కూడా సమావేశమయ్యారు. ఈ రోజు మధ్యాహ్నం పీస్ పార్క్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించనున్నారు. అంతకుముందు సీషెల్స్ స్వాతంత్ర్యం సాధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన ఆ దేశ జాతీయ దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి మోదీ పాల్గొన్నారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మోదీ , ఈ గౌరవాన్ని అందుకున్న మొదటి భారతీయ ప్రధాన మంత్రిగా నిలిచారు.

NSD

## VIBRANT GUJARAT CONFERENCE:

గుజరాత్‌లో 'ప్రాంతీయ ఆకాంక్షలు, ప్రపంచ ఆశయాలు' అనే ఇతివృత్తంతో నాలుగో 'వైబ్రెంట్ గుజరాత్ రీజినల్ కాన్ఫరెన్స్' ఈరోజు వడోదరలోని జి.ఎస్.ఎఫ్.సి ( GSFC) విశ్వవిద్యాలయంలో ప్రారంభం కానుంది. మధ్య గుజరాత్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్, మన్సుఖ్ మాండవీయలతో పాటు రాష్ట్ర కీలక మంత్రులు, అంతర్జాతీయ దౌత్యవేత్తలు పాల్గొననున్నారు. ఈ రెండు రోజుల సదస్సులో భాగస్వామ్య దేశాలైన జపాన్, సింగపూర్, యూఏఈ, ఉక్రెయిన్, రువాండాలకు చెందిన 151 మంది నిపుణులు, ప్రతినిధులతో 30కి పైగా సెమినార్లను నిర్వహించనున్నారు.

NSD

## PREZ - GALLANTRY AWARDS:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న 2026 నాటి రెండవ రక్షణ పురస్కార ప్రదానోత్సవంలో  శౌర్య పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు రక్షణ దళాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు  రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు

సిబ్బందికి రాష్ట్రపతి ఈ శౌర్య పురస్కారాలను అందజేస్తారు. సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు ఇతర భద్రతా సంస్థల సిబ్బంది ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలకు గుర్తింపుగా ఈ అవార్డులను అందజేస్తారు. జమ్మూ కశ్మీర్, ఈశాన్య ప్రాంతాలు దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదం, తిరుగుబాట్లు విదేశీ ముప్పులకు వ్యతిరేకంగా భారతదేశం కొనసాగిస్తున్న పోరాటాన్ని ఈ పురస్కారాలు ప్రతిబింబిస్తాయి; వీటితో పాటు విమానయానం, సముద్ర ఆపరేషన్లు మానవతావాద సహాయక చర్యలలో ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలను కూడా ఇవి గుర్తిస్తాయి. అంతకుముందు ఈనెల 8వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో జరిగిన రక్షణ పురస్కార ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ముర్ము శౌర్య పురస్కారాలను ప్రదానం చేశారు.

NSD

**SC PIL-RAM MANDIR:**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు అందిన విరాళాలలో జరిగినట్లుగా ఆరోపిస్తున్న ఆర్థిక అక్రమాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని కోరుతూ దాఖలైన పిల్ పై అత్యవసర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఈ రోజు నిరాకరించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్ జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌లో ఉన్న అత్యవసరతను ప్రశ్నించింది. అలాగే వేసవి సెలవుల అనంతరం కోర్టు తిరిగి ప్రారంభమైన తర్వాత ఈ పిటిషన్‌ను లిస్ట్ చేయాలని ఆదేశించింది.

NSD

**GOVT- IMPROVEMENT NOTICE MECHANISM:**

జన్ విశ్వాస్ ( నిబంధనల సవరణ) చట్టం, 2026 ద్వారా లీగల్ మెట్రాలజీ చట్టం, 2009 కింద ప్రభుత్వం 'ఇంప్రూవ్‌మెంట్ నోటీసు విధానాన్ని' ప్రవేశపెట్టింది. ఈ కొత్త విధానం ప్రకారం, నిర్దేశిత విధానపరమైన లేదా నియంత్రణ పరమైన తప్పులు మొదటిసారి చేసిన వ్యాపార సంస్థలకు, వారిపై శిక్షార్హమైన చర్యలు ప్రారంభించడానికి ముందే ఆ లోపాన్ని సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తారు. వినియోగదారుల రక్షణను కొనసాగిస్తూనే, స్వచ్ఛంద నిబంధనల అమలును ప్రోత్సహించడం, అనవసరమైన కోర్టు వ్యాజ్యాలను తగ్గించడం నమ్మకమైన నియంత్రణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (సులభతర వాణిజ్యం)ను పెంపొందించడమే ఈ సంస్కరణ ముఖ్య లక్ష్యమని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**CHIRAG PASWAN:**

దేశ సమగ్ర అభివృద్ధికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన ప్రస్తుత కాలపు అవసరమని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. ఇది రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు, యువతకు సుస్థిర వృద్ధిని చేకూరుస్తుందని ఆయన అన్నారు. యువత ఉద్యోగాలు వెతికేవారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించేవారిగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. పర్భణీలోని వసంతరావ్ నాయక్ మరాఠ్వాడా కృషి విద్యాపీఠ్ ఫుడ్ టెక్నాలజీ కాలేజీలో, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తుల పరిశ్రమల క్రమబద్ధీకరణ (PMFME) పథకం కింద ఏర్పాటు చేసిన 'కామన్ ఇంక్యుబేషన్ సెంటర్'ను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. పంట చేతికొచ్చిన తర్వాత జరిగే నష్టాలను తగ్గించాల్సిన అవసరం ఉందని, వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడానికి ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించాలని ఆయన నొక్కి చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లలో "మేడ్ ఇన్ ఇండియా" బ్రాండ్‌ను బలోపేతం చేయడానికి భారతీయ ఆహార ఉత్పత్తులు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని మంత్రి అన్నారు. రసాయన పురుగుమందుల అధిక వాడకం వల్ల భారతీయ వ్యవసాయ ఉత్పత్తుల అంతర్జాతీయ ఆమోదంపై తరచూ ప్రభావం పడుతోందని పేర్కొంటూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింతగా అవలంబించాలని ఆయన కోరారు. ప్రపంచవ్యాప్తంగా కనీసం ఒక్క భారతీయ ఆహార ఉత్పత్తి అయినా ప్రతి డైనింగ్ టేబుల్‌పై స్థానం సంపాదించుకునేలా మన దేశం "గ్లోబల్ ఫుడ్ బాస్కెట్" గా ఎదగాలని ఆకాంక్షించారు.

NSD

**JAGANNATH-SNANA PURNIMA:**

ఒడిశాలోని పూరీ తీర్థక్షేత్రంలో పవిత్రమైన 'దేవ స్నాన జాతర' లేదా 'స్నాన జాతర' (శ్రీ జగన్నాథ స్వామి, బలభద్రుడు దేవి సుభద్రల పవిత్ర స్నానోత్సవం) శ్రీ జగన్నాథ ఆలయంలో సాంప్రదాయ వైభవంతో జరుగుతుండటంతో, ఈరోజు ఉదయం లక్షలాది మంది భక్తులు పూరీ నగరానికి తరలివచ్చారు. వైదిక మంత్రోచ్చారణలు, శంఖ నాదాలు, భక్తి సంగీతం నడుమ దేవతామూర్తులను ఊరేగింపుగా 'స్నాన బేది' (స్నాన వేదిక) వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ఆలయంలోని పవిత్రమైన సువర్ణ బావి నుండి తీసిన 108 కుండల సుగంధ జలాలతో స్వామివార్లకు పవిత్ర స్నానాన్ని నిర్వహిస్తారు. దేవ స్నాన పూర్ణిమ పవిత్ర సందర్భాన జరిగే ఈ వార్షిక ఆచారం, ప్రపంచ ప్రసిద్ధి చెందిన రథయాత్రకు ఒక ముఖ్యమైన ముందస్తు ఘట్టంగా నిలుస్తుంది.

NSD

**J&K-AMARNATH YATRA:**

జమ్మూ కశ్మీర్‌లో జూలై 3 నుండి ప్రారంభం కానున్న వార్షిక శ్రీ అమర్‌నాథ్ జీ యాత్రకు సంబంధించి, యాత్ర సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ యాత్ర అధికారికంగా ప్రారంభం కావడానికి ముందు భద్రతా ఏర్పాట్లు, కాన్వాయ్ కదలికలు మొత్తం సన్నద్ధతను అంచనా వేయడానికి ఈ రోజు పూర్తి స్థాయి డ్రై ట్రయల్ రన్ నిర్వహించినట్లు ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి నివేదించారు.

NSD

**VENEZUELA QUAKE UPDATE:**

వెనిజులాలో బుధవారం సంభవించిన రెండు శక్తివంతమైన భూకంపాల వల్ల మరణించిన వారి సంఖ్య 1,450కి పెరిగిందని వెనిజులా జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ తెలిపారు. తీవ్రమైన రెండు భూకంపాల తర్వాత, వెనిజులాలో 430 తేలికపాటి నుండి మోస్తరు aftershocks నమోదైనట్లు పేర్కొన్నారు.

NSD

**FIFA-KNOCKOUT STAGE**:

ఫిఫా (FIFA) ప్రపంచకప్ నాకౌట్ దశలో, అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కెనడా 1-0 తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి, నాకౌట్ దశలో తన మొట్టమొదటి విజయాన్ని నమోదు చేసింది. కెనడా జూలై 4 నాడు హ్యూస్టన్‌లో జరగబోయే తదుపరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్ లేదా మొరాకోతో తలపడటానికి ముందడుగు వేసింది. గ్రూప్ దశ ముగిసిన తర్వాత మిగిలిన 32 జట్లతో 2026 ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ దశ ఈ రోజు అధికారికంగా ప్రారంభమైంది. జూలై 19 న జరిగే ఫిఫా ప్రపంచకప్ ఫైనల్‌తో ముగిసే ఈ సింగిల్-ఎలిమినేషన్ టోర్నమెంట్‌కు ఈ దశే ఆరంభం.

NSD

**REV. MEN'S HOCKEY-FIH PRO LEAGUE:**

లండన్‌లోని లీ వ్యాలీ హాకీ అండ్ టెన్నిస్ సెంటర్‌లో నిన్న జరిగిన ఎఫ్ఐహెచ్ (FIH) హాకీ ప్రో లీగ్ రివర్స్ మ్యాచ్ నిర్ణీత సమయంలో 0-0 తో డ్రాగా ముగియడంతో, పెనాల్టీ షూట్-అవుట్‌లో భారత్ 3-2 తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. హాకీ ప్రపంచకప్‌నకు ముందు భారత్‌కు ఇదే చివరి ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ మ్యాచ్ కావడం విశేషం.

NSD

**JAGANNATH-SNANA PURNIMA:**
In Odisha, lakhs of devotees thronged the pilgrim city of Puri this morning as the sacred Deba Snana Jatra or the Snana Jatra, or the ceremonial bathing festival of Lord Jagannath, Lord Balabhadra and Devi Subhadra, is being observed with traditional grandeur at the Shree Jagannath Temple. The deities have been brought in a ceremonial procession to the Snana Bedi, where they will be bathed with 108 pots of sanctified water drawn from the temple's sacred Golden Well amid Vedic chants, blowing of conches and devotional music. The annual ritual, held on the auspicious occasion of Deba Snana Purnima, marks an important prelude to the world-famous Rath Yatra..

**J&K-AMARNATH YATRA:**
In Jammu and Kashmir with the annual Shri Amarnath Ji Yatra set to begin on July 3, all preparations have been completed for the smooth conduct of the pilgrimage. Akashvani Jammu Correspondent reports that a full-scale dry trial run was conducted today to assess security arrangements, convoy movement, and overall preparedness before the official commencement of the pilgrimage.

**PREZ - GALLANTRY AWARDS:**
President Droupadi Murmu will present gallantry awards at the second Defence Investiture Ceremony of 2026 at Rashtrapati Bhavan in New Delhi today. President will confer Gallantry Awards to personnel of the Defence Forces, Central Armed Police Forces and State/UT Police at 5 PM. These awards are given away in recognition of exceptional acts of bravery by personnel of the Armed Forces, Central Armed Police Forces and other security agencies. The awards reflects India’s continuing battle against terrorism, insurgency and hostile threats across Jammu & Kashmir, the Northeast and along the country’s borders, while also recognising acts of extraordinary courage in aviation, maritime operations and humanitarian missions. President Murmu had earlier conferred gallantry awards at the Defence Investiture Ceremony (Phase-I) at Rashtrapati Bhavan on the 8th of this month.

**VENEZUELA QUAKE UPDATE:**
Venezuelan National Assembly President Jorge Rodriguez said that the death toll from two powerful earthquakes that struck Venezuela

Wednesday has risen to 1,450. After the two powerful magnitude 7.2 and 7.5 earthquakes, Venezuela has recorded 430 light to moderate aftershocks, Rodriguez said in the latest government update on the national emergency.

**CHIRAG PASWAN:**

Union Minister for Food Processing Industries Chirag Paswan has said that the establishment of food processing industries is the need of the hour for India's holistic development, as it can ensure sustainable growth for farmers, rural economies, and the youth. He urged young people to aspire to become job creators rather than job seekers. The Minister was speaking after inaugurating a Common Incubation Centre established under the Pradhan Mantri Formalisation of Micro Food Processing Enterprises (PMFME) Scheme at the College of Food Technology, Vasantrao Naik Marathwada Krishi Vidyapeeth, Parbhani. Addressing the gathering, the Minister said that achieving the vision of a Viksit Bharat requires active participation from students, farmers, and youth. While India has attained self-sufficiency in foodgrain production, the next priority should be value addition through food processing to improve farmers' incomes. He stressed the need to minimise post-harvest losses and promote food processing to enhance the value of agricultural produce. Highlighting the success of the PMFME Scheme, he said that many young entrepreneurs and women have transformed small-scale ventures into successful businesses with substantial turnovers. Emphasising quality, the Minister said that Indian food products must meet global standards to strengthen the "Made in India" brand in international markets. He also called for greater adoption of natural farming practices, noting that excessive use of chemical pesticides often affects the global acceptance of Indian agricultural products. Expressing confidence in India's potential, he said the country should emerge as the "Global Food Basket," with at least one Indian food product finding a place on dining tables across the world.

**REV. MEN'S HOCKEY-FIH PRO LEAGUE:**

The Indian Men’s Hockey Team displayed remarkable defensive resilience to defeat England 3-2 in the penalty shoot-out after a hard-fought 0-0 draw in the reverse fixture of the FIH Hockey Pro League at the Lee Valley Hockey and Tennis Centre in London yesterday.

## GOVT- IMPROVEMENT NOTICE MECHANISM:

The Government has introduced the Improvement Notice Mechanism, under the Legal Metrology Act, 2009 through the Jan Vishwas (Amendment of Provisions) Act, 2026. Under the new mechanism, businesses committing specified first-time procedural or regulatory non-compliances will be given an opportunity to rectify the deficiency before penal proceedings are initiated. The Ministry of Consumer Affairs said that the reform aims to promote Ease of Doing Business (EoDB) by encouraging voluntary compliance, reducing unnecessary litigation and supporting a more trust-based regulatory framework, while maintaining strong consumer protection. The Ministry highlighted that the under the new mechanism, a Legal Metrology Officer can issue an Improvement Notice to businesses committing specified first-time procedural or regulatory violations, giving them reasonable time to correct the deficiencies. If the entity complies within the prescribed period, penal proceedings and litigation can be avoided. However, failure to comply with the notice, repeated violations, fraud, tampering and other acts affecting consumer interests will continue to attract strict action under the Legal Metrology Act.

## SC PIL-RAM MANDIR:

The Supreme Court today refused an urgent hearing on a PIL seeking a court-monitored probe and forensic audit into alleged financial irregularities in donations received by the Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust. The Bench of Justices M.M. Sundresh and Sheel Nagu questioned the urgency and directed that the plea be listed after the court reopens following the summer vacation.

## PM- SEYCHELLES TEMPLE

Prime Minister Narendra Modi today visited the Navasakti Vinayagar Temple in Victoria, Seychelles, on the third day of his visit to the African country. He also met the Indian diaspora there. Mr Modi is scheduled to pay floral tribute at Mahatma Gandhi statue at Peace Park, later in the day.

Yesterday, Prime Minister Modi attended the National Day celebrations of Seychelles, marking the 50th anniversary of Independence of the country. Mr Modi attended the celebrations as the Guest of Honour, becoming the first Indian Prime Minister to be accorded this honour.